

# మనం



చిత్తూరు | తిరుపతి

గురువారం 16, ఏప్రిల్ 2025

4 పేజీలు


# అనుసంధానంగా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్

**తిరుపతిలో స్పోక్స్ మోడల్ తాత్కాలిక భవనం కోసం ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్**





తిరుపతిటౌన్, ఏప్రిల్ 15,మనం న్యూస్: తిరుపతి లో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కు అనుసంధానం గా ఏర్పాటు కానున్న స్పోక్స్ మోడల్ తాత్కాలిక భవన%శీ% కోసం గుర్తింపు పనులు వేగవంత చేయాలి అని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు.మంగళవారం రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కు అనుసంధానంగా రాష్ట్రం లో ఐదు స్పోక్ మోడల్ తాత్కాలిక భవనాలు ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో మన తిరుపతి లో ఏర్పాటు చేయనున్న స్పోక్ భవనం కోసం నేడు ఐఐటి, ఏపీఐఐసీ పలు భవనాలను ఐ టి ఈ సి ఓ ఎస్ డి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా దీప్తి, ఐఐటి ఏర్పేడు డైరెక్టర్ సత్యనారాయణ, అమరాజా ఆదోని కంపెనీ ప్రతినిధులు, శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ విజయ్ భరత్ రెడ్డి సంబంధిత అధికారులతో పరిశీలించి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. %+.ా వీం.చీశీ.ా%3 మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు మన రాష్ట్రం లో రాష్ట్ర ముఖ్యమంత్రి రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు చేశారని ఇందులో భాగంగా రాష్ట్రంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కు అనుసంధానంగా 5 %ూూాజ% ( సింగల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ ) హబ్ ల ఏర్పాటు చేయనున్నారని, విశాఖపట్నం ,రాజమండ్రి, ఎన్టీఆర్ జిల్లా, తిరుపతి జిల్లా, అనంతపూర్ జిల్లా ప్రత్యేక హబ్ స్పోక్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించిందనీ అందులో భాగంగా. తిరుపతి లో ఏర్పాటు కానున్న %ూూాజ% (సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్) హబ్ ఏర్పాటుతో కొత్త టెక్నాలజీ ఆవిష్కరణలకు ముందుకు వచ్చే విద్యార్థులకు అన్ని విధాలా సపోర్ట్ అందించి నూతన ఆవిష్కరణలకు దోహద పడేలా ఈ కార్యక్రమం ఉపయోగకరంగా ఉంటుందని, ఆదానీ, అమర్ రాజ, నవయుగ పరిశ్రమల సహకారంతో ఐఐటి తిరుపతి సరికొత్త టెక్నాలజీ ఆవిష్కరణల ఇన్నోవేషన్ ల కొరకు సరి కొత్త ఐడియా లతో ఆవిష్కరణలకు వచ్చే విద్యార్థులకు సాఫ్ట్వేర్, హార్డ్ వేర్ అన్ని విధాల సపోర్ట్ అందించి దక్షిణ ఆంధ్ర కవర్ చేసేలా ఐఐటీ, తిరుపతి స్పోక్ హబ్ గా నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి ఉండనున్నదని, అందులో భాగంగానే ఈరోజు తిరుపతి జిల్లాలో ఏర్పాటు చేయనున్న స్పోక్స్ మోడల్ కోసం తాత్కాలిక భవనం కోసం పరిశీలించడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో చీఫ్ ఆర్కిటెక్చర్ మణి సందీప్, సి ఓ ఓ ఆదాని కృష్ణపట్నం పోర్టు లిమిటెడ్ రాజన్ బాబు, నవయుగ సీఈవో సుబ్బారావు, పి డి లు డిఆర్డిఏ, మెప్మా శోభన్ బాబు, రవీంద్ర, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి సుధాకర్ రావు, ఏర్పేడు తహసిల్దార్ భార్గవి, డిప్యూటీ తాసిల్దార్ మాధురి, తదితరులు పాల్గొన్నారు.



## టీడీపీ కార్యాలయంలో ఘనంగా బొజ్జల గోపాల కృష్ణా రెడ్డి జయంతి.

శ్రీకాళహస్తి, ఏప్రిల్ 15,మనం న్యూస్. శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారంమాజీమంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. బొజ్జల గోపాల కృష్ణారెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి గోపాలకృష్ణారెడ్డి తో నడిచిన అభిమానులకు కేక్ తినిపించారు. ఈ సందర్బంగా పలవురు టీడీపీ నాయకులు బొజ్జల గోపాల కృష్ణారెడ్డి ని స్మరించుకుని వారు చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని గుర్తుచేసుకున్నారు. జయంతి సందర్బంగాఉచిత ఐ క్యాంపును ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే ప్రారంభించారు.కార్యక్రమం లో బొజ్జల బృందమ్మ, బొజ్జల రిషితా రెడ్డి,నాయకులు విజయకుమార్, మునిరజానాయుడు, షాకీర్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో డ్రోన్ కెమెరా కలకలం

**శ్రీవారి ఆలయం పై డ్రోన్ కెమెరా ఎగరవేసిన మహారాష్ట్రకు చెందిన భక్తుడు అరెస్ట్**

**నిద్రావస్థలో అలిపిరి తనిఖీ కేంద్రం సిబ్బంది**





తిరుమల,ఏప్రిల్ 15,మనం న్యూస్:: కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీనివాసుడు కొలువైన తిరుమలలో శ్రీవారి ఆలయం పరిసర ప్రాంతాలలో డ్రోన్ కెమెరా కలకలం రేపింది తిరుమల శ్రీవారి ఆలయం సమీపంలో దాదాపు పది నిమిషాల పాటు ఈ డ్రోన్ చక్కర్లు కొట్టింది రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన అన్షుమన్ తరెజా అనే ఓ యూట్యూబర్ మంగళవారం సాయంత్రం శ్రీవారి ఆలయం ఎదురుగా ఉన్న హరినామ సంకీర్తన మండపం వద్ద డ్రోన్ ఎగరవేసినట్లు టిటిడి విజిలెన్స్ సిబ్బంది గుర్తించారు. వెంటనే అతనిని అదుపులోకి తీసుకొని డ్రోన్ కెమెరాను స్వాధీనం చేసుకుని పోలీసులకు అప్పగించారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.తిరుమల శ్రీవారి ఆలయం భద్రత దృష్ట్యా తిరుమలలో ఎటువంటి డ్రోన్లు ఎగరవేసేందుకు అనుమతి లేదు కొండపైకి వచ్చే వాహనాలను అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద భక్తులను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాకే తిరుమలకు వెళ్లేందుకు అనుమతిస్తారు కానీ అధికారుల కళ్ళు కప్పి డ్రోన్ కెమెరాను తీసుకురావడమే కాకుండా వీడియోలు తీయడం కూడా కలకలం రేపింది గతంలోనూ శ్రీవారి ఆలయం పై అగంతకులు డ్రోన్ ఎగరవేసిన ఘటనలు చాలా ఉన్నాయి.

నిద్రావస్థలో అలిపిరి తనిఖీ కేంద్రం సిబ్బంది

అలిపిరి తనిఖీ కేంద్రంలోని నిఘా సిబ్బంది వైఫల్యం కారణంగానే భక్తుడు డ్రోన్ కెమెరా ను తిరుమలకు తీసుకొచ్చారని తెలుస్తోంది. శనివారం రోజున మహారాష్ట్ర కు చెందిన ముగ్గురు భక్తులు పాదరక్షలు ధరించి స్వామివారిని దర్శించుకునేందుకు మహద్వారం వద్దకు వచ్చిన ఘటనలో 13 మంది సిబ్బందిని సస్పెన్షన్ కు టీటీడీ ఈఓ ఆదేశించిన ఘటన జరిగి మూడు రోజులు కూడా గడవక ముందే మరోసారి ఇలా జరగడం తిరుమల శ్రీవారి ఆలయం భద్రతా వైఫల్యానికి నిదర్శనం అని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## రెండు రోజుల పర్యటన నిమిత్తం 16న (నేడు) అసెంబ్లీ పద్దుల కమిటీ జిల్లాకు రాక

**జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్**



తిరుపతి , ఏప్రిల్ 15: రెండు రోజుల పర్యటన నిమిత్తం ఈ నెల ఏప్రిల్ 16 న అసెంబ్లీ పద్దుల కమిటీ జిల్లాకు రానుందని తిరుపతి జిల్లా కలెక్టర్ డా.వెంకటేశ్వర్ ఎస్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.అసెంబ్లీ పద్దుల కమిటీ ఛైర్మన్ జోగేశ్వర రావు తో పాటు 11 మంది సభ్యులతో కూడిన పద్దుల కమిటీ ఏప్రిల్ 15 న విజయవాడ నుండి రాత్రి బయలుదేరి 16 వ తేది ఉదయం 5.15 గంటలకు తిరుపతి శ్రీ పద్మావతి అతిథి గృహం చేరుకుని అనంతరం 11.00 గంటలకు రోడ్డు మార్గాన బయల్దేరి చిత్తూరు జిల్లా సమీక్ష ముగించుకుని, సాయంత్రం 5.30 గం.లకు రోడ్డు మార్గంలో బయలుదేరి రాత్రి 7.30 గంటలకు తిరుమల చేరుకొని రాత్రి బస చేసి 17వ తేది ఉదయం శ్రీ వారి దర్శనం చేసుకుని, 10.00 గంటలకు తిరుమల నుండి బయలుదేరి తిరుపతి శ్రీ పద్మావతి అతిథి గృహం చేరుకొని 11.30గంటలకు పద్మావతి అతిథి గృహం నందు టి.టి.డి ఈ.ఓ మరియు ఇతర అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి సాయంత్రం 5.15 గంటలకు రైలు మార్గం ద్వారా విజయవాడ తిరుగు ప్రయాణం కానున్నారని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మత్తు పదార్థాల నివారణ కోసం సమావేశమైన ఈగల్ టీం





రాయచోటి, ఏప్రిల్ 15,మనం న్యూస్: జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ (పరిపాలన)యం.వెంకటాద్రి ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణా మరియు వినియోగాన్ని అరికట్టడానికి ఏర్పాటు చేసిన "ఎలైట్ "యాంటీ - నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్ఫోర్స్మెంట్ ( ఈగల్) సమావేశం జరిగింది.ఈ సమావేశం లో మాదక ద్రవ్యాల నివారణకు సంబంధించిన వ్యూహాలు, ప్రణాళికలు మరియు అమలు గురించి చర్చించారు. అన్నమయ్య జిల్లా లో మాదక ద్రవ్యాల సమస్యను సు సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ఈ బృందం చర్యలు తీసుకుంటుంది.మాదకద్రవ్యాల వినియోగం పై ప్రజలకు అవగాహన కల్పించడం విద్యార్థులు మరియు యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా రక్షించడం మాదకద్రవ్యాల కేసుల దర్యాప్తు మరియు ప్రాసిక్యూషన్ వేగవంతం చేయడం ,వివిధ కార్యక్రమాలను జిల్లాలో నిర్వహించడం జరుగుతుంది.పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం, టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ 1972 ద్వారా సమాచారం సేకరించడం, మాదకద్రవ్యాల బారిన పడిన వారికి పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడం. ఈగల్ టీం ముఖ్య ఉద్దేశం రాష్ట్రంలో ఈగల్ టీం డైరెక్టర్ గా ఆ.కే. రవికృష్ణ ఐపీఎస్ వ్యవహరిస్తున్నారు.జిల్లాలో డాక్టర్ గారి రసీదు లేకుండా మెడికల్ స్టోర్ కి వస్తే మందులు ఇవ్వద్దు. రసీదు లేకుండా మందులు ఇస్తే మెడికల్ స్టోర్ లపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇది ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడానికి మరియు మందులు దుర్వినియోగం నివారించడానికి మేము తీసుకున్న చర్య. విద్యార్థులలో డ్రగ్స్ వినియోగాన్ని గుర్తించడానికి మరియు నిరోధించడానికి పాఠశాలల్లో ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల కోసం ఒక అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. విద్యార్థులు మాదకద్రవ్యాల వినియోగం యొక్క సంకేతాలను గుర్తించడానికి మరియు దానిని నిరోధించడానికి ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులకు జ్ఞానం నైపుణ్యాలు మరియు వనరులను అందించడం మాదకద్రవ్యాల వినియోగం యొక్క ప్రారంభ సంకేతాలు మరియు లక్షణాలపై ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం మాదకద్రవ్యల సమస్యలతో బాధపడుతున్న విద్యార్థులను గుర్తించి వారికి అవగాహన సదస్సులు కల్పించడం.పాఠశాల మరియు ఇంటి వద్ద మాదకద్రవ్యాలు వినియోగాన్ని నిరోధించడానికి వ్యూహాల పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం.

విద్యార్థులకు సహాయం చేయడానికి అందుబాటులో ఉన్న వనరులు మరియు మద్దతు వ్యవస్థల గురించి తెలియజేయడం. పాఠశాల ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల మధ్య సహకారాన్ని ప్రోత్సహించడం. మాదకద్రవ్యాల నివారణ నిపుణులు, మానసిక ఆరోగ్య నిపుణులు, మరియు విద్యావేత్తలతో కలిసి పనిచేయడం స్థానిక పరిస్థితులు మరియు అవసరాలకు తగినట్లుగా కార్యక్రమం రూపొందించడం సమాచారం చర్చలు దృశ్య ప్రదర్శనలు మరియు కే స్టడీస్ వంటి వివిధ పద్ధతులను ఉపయోగించడం

3లో



## వైసీపీ మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డిపై లక్కిరెడ్డిపల్లె టిడిపి నాయకులు ఫైర్

లక్కిరెడ్డి పల్లి ఏప్రిల్ 15 మనం న్యూస్: వీరభద్ర స్వామి ఆలయంలో ప్రమాణం చేసేందుకు మా మంత్రి అవసరం లేదు మేము సిద్ధం 2024 ఎన్నికల్లో నువ్వు వైసీపీ నుంచి 11 కోట్లు డబ్బులు తీసుకున్నావని వీరభద్ర స్వామి ఆలయంలో ప్రమాణం చేసేందుకు మేము సిద్ధం మా నాయకుడు 40 లక్షలు తీసుకున్నాడని నువ్వు ప్రమాణం చేయడానికి సిద్ధమా? మా సవాల్ ను స్వీకరించు మంత్రి రాంప్రసాద్ రెడ్డి పైన మంత్రి కుటుంబం పై అసత్య ఆరోపణలు చేయడం తగదు నీతి నిజాయితీ గురించి మీరు మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయి ఏ పార్టీ అధికారంలో ఉన్నా కూడా మీ పనులు మీరు చేసుకుంటూ పోతున్నారుమా నాయకుడు ఎవ్వరి కాళ్లు పట్టుకుని టికెట్ తెచ్చుకోలేదు ప్రజా ఆదరణ సమర్థమంత నాయకుడు కాబట్టే చంద్రబాబు నాయుడు మా నాయకుడికి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారు.

# యువత అవకాశాలను అందిపుచ్చుకుని అభివృద్ధి సాధించాలి

**ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి.**





శ్రీకాళహస్తి, ఏప్రిల్ 15,మనం న్యూస్. యువత ప్రభుత్వం అందించే అవకాశాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి వైపు పయనించాలని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ లు కోరారు. మంగళవారం స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణ రెడ్డి జయంతి సందర్భంగా స్కిల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు.జాబ్ మేళాను ఎమ్మెల్యే దగ్గరుండి అన్ని ఏర్పాట్లు చేశారు. జాబ్ మేళా ను తిరుపతి జిల్లా కలెక్టర్, రాష్ట్ర యాదవ్ సంఘ సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.దాదాపు 2000 మంది నిరుద్యోగులు జాబ్ మేళాలకు హాజరయ్యారు. దాదాపు 1000 మందిఉద్యోగాలకు ఎంపికవ్వడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. జిల్లా ఎస్పీ తో కలిసి ఉద్యోగ నియామక పత్రాలను బొజ్జల సుధీర్ రెడ్డి అందించారు. ఈ సందర్భంగాబొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడు తూ తన తండ్రి గారి జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ జాబ్ మేళా ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చిందన్నారు. ఇంత మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం లో అనేక పరిశ్రమలు స్థాపించడం బొజ్జల గోపాలకృష్ణ రెడ్డి వల్లే నన్నారు. గోపాలకృష్ణరెడ్డి జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం జాబ్ మేళా నిర్వహిస్తామన్నారు.



## "నేటి బాలలే రేపటి భావి భారత సమాజ నిర్మాణ సారథులు"

మదనపల్లి, ఏప్రిల్ 15,మనం న్యూస్. జీవీఎస్ విద్యాదీపం ద్వారా నడపబడుతున్న ఈవినింగ్ స్టడీ సెంటర్స్ జి వి ఎస్ విద్యా దీపం రామా నాయక్ తండా క్లస్టర్ - 1 సెంటర్ ను గ్రేట్ విజన్ సొసైటీ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ జి వి ఎస్ బాబు గారు సందర్శించడం జరిగింది. దానములలో కెల్లా విద్యాదానం గొప్పది అందుకే గ్రేట్ విజన్ సొసైటీ ద్వారా మా వంతు సాయంగా విద్య దానం చేస్తున్నామని ఫౌండర్ డాక్టర్ జి వి ఎస్ బాబు అన్నారు. ఉపాధ్యాయురాలు ప్రసన్నకుమారితో మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతంలో ఉన్న పిల్లలలో ఉన్న సృజనాత్మక

3లో

# గంగమ్మ జాతరను ఘనంగా నిర్వహిద్దాం..

**కమిషనర్ ఎన్ మౌర్య**





తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతరను అద్భుతంగా నిర్వహించేందుకు అందరూ కలసికట్టుగా పని చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. మంగళ వారం ఉదయం తాతయ్యగుంట గంగమ్మ గుడిలో జాతరకు చేయాల్సిన ఏర్పాట్లపై డిప్యూటీ మేయర్ ఆర్.సి. మునికృష్ణ, అన్ని విభాగాల అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. గతంలో ఏర్పాట్లు, ప్రస్తుతం చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తాతయ్యగుంట గంగమ్మ జాతర వైశిష్ట్యానికి తగ్గట్టుగా అన్ని ఏర్పాట్లు ఏర్పాట్లు చేసేందుకు అధికారులు, సిబ్బంది ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. నగరపాలక సంస్థ తరపున చేయాల్సిన అన్ని ఏర్పాట్లను పరిశీలించాలని అన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు సరఫరా చేయాలని, వాహనాలు పార్కింగ్, క్యూ లైన్ల ఏర్పాటు, భక్తులు పొంగళ్ళు పెట్టుకునేందుకు చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులు అన్ని ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. అలాగే భక్తులకు ఇబ్బంది లేకుండా ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అన్నారు. కమిషనర్ వెంట తాతయ్య గుంట గంగమ్మ గుడి ఈఓ జయకుమార్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్ , డి.ఈ రాజు, ఏసిపి బాలాజీ, రెవెన్యూ ఆఫీసర్లు సేతుమాధవ్, రవి, సర్వేయర్ కోటేశ్వర రావు,శానిటరీ సూపర్ వైజర్ సుమతి తదితరులు ఉన్నారు.

### దార్తి ఆబా జన్ జాటియ గ్రామ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమాన్ని

# గిరిజన జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో పక్కాగా అమలు అవ్వాలి

**జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్**



రాయచోటి, ఏప్రిల్ 15:మనం న్యూస్: దార్తి ఆబా జన్ జాటియ గ్రామ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమాన్ని గిరిజన జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో పక్కాగా అమలు అవ్వాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల సహాయంతో నిర్వహించబడే దార్తి ఆబా జన్ జాటియ గ్రామ ఉత్కర్ష అభియాన్ కార్యక్రమంపై జిల్లా గిరిజన సంక్షేమ శాఖ హౌసింగ్ పంచాయతీరాజ్ గ్రామీణ నీటి సరఫరా శాఖ విద్యుత్ వైద్య ఆరోగ్యశాఖ తదితర శాఖల అధికారులతో జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి సురేష్ సమావేశాన్ని ప్రారంభిస్తూ.... అన్నమయ్య జిల్లాలో నాలుగు మండలాలలోని 17 గ్రామాలు ఈ కార్యక్రమం కింద ఎంపిక కాబడ్డాయని ఈ గ్రామాలలో 50 శాతం పైబడి జనాభా గిరిజనులు ఉన్నట్లుగా జిల్లా సంయుక్త కలెక్టర్ కు వివరించారు. ఈ గ్రామాలలో వివిధ శాఖల సమన్వయంతో కేంద్ర ప్రభుత్వ సహాయంతో పక్కా ఇళ్ల నిర్మాణం, జలజీవన్ మిషన్, ఇంటింటికి విద్యుత్తు, సోలార్ ప్యానల్ నిర్మాణం, జాతీయ హెల్త్ మిషన్, ఉజ్వల యోజన, పోషణ్ అభియాన్, సమగ్ర శిక్ష, తదితర పథకాలను అమలు చేయబోతున్నామన్నారు.

అనంతరం జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ.... కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులు 50 శాతం పైగా ఉన్న గ్రామాలపై దృష్టి సారించారని పార్టీ అభివృద్ధికి పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీ మరియు మండల స్థాయి కమిటీలు ఎప్పటికప్పుడు ఈ కార్యక్రమాలపై సమీక్ష సమావేశాలను నిర్వహించుకొని సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలు పక్కాగా అమలయ్యేల చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొన్ని గ్రామాలలో కొంతమంది లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అమలు అవ్వని పక్షంలో వారందరికీ సహాయ సహకారాలు అందించి సంక్షేమ మరియు అభివృద్ధి ఫలాలను వారికి అందజేయాలన్నారు. అటవీ ప్రాంతం ఉన్న గ్రామాలలో అటవీ హక్కుల చట్టాలను అమలు చేసి గ్రామస్తులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్డులు, గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద లబ్ధిదారులకు ఇచ్చే కార్డులు అందని వారికి అందేలా చేయాలన్నారు. కిసాన్ సమాన్ నిధి పథకానికి సంబంధించిన లబ్ధిదారులకు అవసరమైన సహాయ సహకారాలు అందించి గిరిజనుల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సికిల్ సెల్ అనీమియా రక్తపరీక్షలు చేయించుకోవాలి: డాక్టర్ కావ్య గంధ





కలికిరి, ఏప్రిల్ 15, మనం న్యూస్: సికిల్ సెల్ అనీమియా రక్తపరీక్షలు ఎస్. టి. కాలనీ లోని ప్రజలు అందరు చేయించుకోవాలని మేడి కుర్తి పి. హెచ్. సి. వైద్యులు డాక్టర్ కావ్య గంధ మరియు హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ అన్నారు. మంగళవారం మండల కేంద్రం లోని ఎస్. టి. కాలనీ లో నిర్వహిస్తున్న 104 సేవలలో భాగంగా హాజరైన ప్రజలకు హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ సికిల్ సెల్ అనీమియా పై అవగాహన కల్పించి కరత్రాలు పంపిణీ చెసారు. ఈ వ్యాధి వారస్వతంగా వచ్చే ఎర్ర రక్తకణముల వ్యాధి. ఈ జబ్బు తల్లిదండ్రుల నుండి జన్యుపరంగా పిల్లలకు వస్తుంది. సికిల్ సెల్ ఎనిమియా వ్యాధి లక్షణాలు రక్తకణాల సంఖ్య తగ్గడం, కళ్ళు పసుపు రంగు లోకి మారడం, తీవ్రమైన వళ్ళు నొప్పులు, కీళ్ళ నొప్పులు, శ్వాస తీసుకోవడం లో కష్టం, అలసట, తరచుగా వచ్చే అంటువ్యాధులు, గర్భ ధారణ సమయం లో సమస్యలు, అవయవ వైపల్యం, పెరుగుదల సమస్యలు. ఈ వ్యాధి నిర్ధారణ కొరకు ప్రతీ ఆరోగ్య కార్యకర్త దగ్గర పరీక్ష కిట్స్ అందుబాటులో ఉన్నాయి. ఒక్క చుక్క రక్తం తో పరీక్ష చేసుకోవచ్చు. సున్నా నుండి 40సంవత్సరాల లోపు గిరిజనులు పరీక్షలు చేసుకోవాలి. వ్యాధి నిర్ధారణ ఐతే హైడ్రాక్సీ యూరియా మాత్రలు తో పాటు ఫోలిక్ ఆసిడ్ మాత్రలు కూడా ఇవ్వడం జరుగుతుంది. అవసరం ఐతే రక్తం ఎక్కించాలిసి వస్తుంది. వ్యాధి యొక్క స్థాయి ని బట్టి ఎముక మజ్జ మార్చబడుతుంది అన్నారు. అనంతరం డెంగీ, మలేరియా, టి. బి, వడ దెబ్బ, లెప్రసీ, పౌష్టికాహారం పై కూడా అవగాహన కల్పించి ప్రజల చేత నినాదాలు చేస్తూ ప్లేకార్డ్స్ ప్రదర్శన చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో వైద్యులు డాక్టర్ కావ్య గంధ, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ, ఎమ్. ఎల్. హెచ్. పి. సైరా బాను, ఏ. ఎన్. ఎమ్ రమాదేవి, ఆశా కార్యకర్తలు అరుణ, ధనలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్త తిరుమల, 104సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రపంచ నాయకులు డా. బాబాసాహేబ్ అంబేడ్కర్





మదనపల్లి, ఏప్రిల్ 15,మనం న్యూస్: బహుజన సేన జిల్లా అధ్యక్షులు రూపక్ నాయక్ మరియు భాను ప్రకాష్ వర్ల ఆధ్వర్యంలో డా. బాబాసాహేబ్ బిఆర్ అంబేడ్కర్ 134వ జయంతి చిలకవారిపల్లి నందు ఘనంగా నిర్వహించబడ్డాయి. భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డా. భాభాసాహెబ్ అంబేడ్కర్ 130వ జయంతి సంధర్భంగా సమసమాజ స్థాపనకై దేశ ప్రజల కోసం బాబాసాహెబ్ చేసిన కృషిని గుర్తుచేసుకోవల్సిన సంధర్భం ఎంతైనా ఉంది.భారతరత్న డా. బీఆర్ అంబేడ్కర్ సంఘసంస్కర్త, ప్రజాతంత్రవాది. భారత రాజ్యాంగ నిర్మాతగా డా. అంబేడ్కర్ చరిత్రలో స్థిరపడిపోయినా ఈ భహుముఖ ప్రజ్ఞాపాటవాల గురించి చర్చ నడవలేదు. 1927లో హిల్టన్ యంగ్ కమిషన్కు డా. అంబేడ్కర్ ఇచ్చిన మహాజరు ఆధారంగానే రిజర్వు బ్యాంకు విధి విదానాలు రూపుదిద్దుకున్నాయి. భారతీయ ద్రవ్యం, ఆర్థిక సమస్యలపై ఏర్పడ్డ రాయల్ కమిషన్ అంబేడ్కర్ వ్రాసిన 'రూపాయి సమస్యలు, పుట్టుక, పరిష్కారం' అన్న గ్రంధంతో తీవ్రంగా ప్రభావితమైనది. 1934లో భారత రిజర్వు బ్యాంకు చట్టం వచ్చింది. 1942-46 మధ్యకాలంలో వైస్రాయ్ మంత్రిమండలిలో ఆయన కార్మిక, నీటిపారుదల, విద్యుత్ శాఖమంత్రిగా పనిచేశారు. కేంద్ర జలవనరుల సంఘం, దేశంలో విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన మౌలిక వనరులు సమకూర్చటానికి ఉద్దేశించిన కేంద్ర సాంకేతిక విద్యుత్ బోర్డ్సు కూడా ఆయనే ఆద్యుడు. డా. అంబేడ్కర్ జీవితాన్ని, కృషిని అధ్యయనం చేసిన వారికి కొన్ని విషయాలు స్పష్టంగా అర్థం అవుతాయి. ఆయన దృక్పథం అందరికి సమాన హక్కులు కోరుతుంది. రాజ్యాంగ పరిషత్లో తన చివరి ప్రసంగంలో తన ఆలోచనను మరింత విపులీకరించారు. 'మనం సాదించిన రాజకీయ ప్రజాస్వామ్యాన్ని, సామాజిక ప్రజాస్వామ్యంగా మార్చలిసిన అవసరం ఉంది. పునాదిలో సామాజిక ప్రజాస్వామ్యం లేనిదే రాజకీజా ప్రజాస్వామ్య మనుగడ సాగించజాలదు" అన్నారు. పథమ న్యాయశాఖ మంత్రిగా మహిళా హక్కులను చట్టబద్ధం చేయటానికి ఆయన ఎనలేని ప్రాధాన్యత ఇచ్చారు. డా. అంబేడ్కర్ న్యాయశాఖ మంత్రికాకముందే మహిళా ఉద్ధరణ కోసం పని ప్రారంభించారు. లొథియన్ కమిషన్ 1932, విచారణలోనూ 1933-34లో ఏర్పాటైన జాయంట్ సెలెక్ట్ కమిటీ ముందూ మహిళా హక్కుల కోసం వాదించారు. దాని ఫలితంగానే 1935 భారత ప్రభుత్వ చట్టంలో తొలిసారి మహిళలకు ఓటు హక్కు దక్కింది. రాజ్యాంగ ముసాయిదాలో కూడా 14-16 అధికరణాల ద్వారా మహిళలకు పౌర హక్కులు ధాఖలు పర్చటంతో పాటు, కన్యాశుల్కానికి స్వస్తి చెప్పటంలో ఆయనదే ప్రధాన పాత్ర.

స్వాతంత్ర్యానికి ముందే మంత్రివర్గంలో చేరమని డా. అంబేద్కర్ను నెహ్రూ ఆహ్వానిచారు. ఆ నాటి హింధూ చట్టం గురించి ఉన్న వేర్వేరు వ్యాఖ్యానాలను క్రోడీకరించి ఒకే చట్టాన్ని దేశం ముందుంచే క్రమంలో డా. అంబేడ్కర్ హిందూస్మృతిని ప్రతిపాదించారు. విప్లవాత్మకమైన ఈ చట్టం మహిళలకు సమాన హక్కులు కల్పించటంతో పాటు కులపరమైన వ్యత్యాసాలకు తావు లేకుండా చేసింది. బీఎన్ రావు కమిటీ ప్రతిపాదించిన ముసాయిదాను పరిశీలించిన ఆయన అనేక ముఖ్యమైన సవరణలతో హిందూ స్మృతి బిల్లు ప్రతిపాదించారు. దీనితో మొదటసారిగా వితంతువులు, కూతుళ్ళు, కొడుకులతో పాటు తండ్రి ఆస్తిలో సమాన హక్కుదారులయ్యారు. గృహహింస లేదా భర్తలు నిర్లక్ష్యం చేయటం కారణంగా భార్యలకు విడాకులు తీసుకునే హక్కు దక్కింది. భర్త రెండో భార్యను పెళ్లాడటాన్ని నిషేదించింది. వేర్వేరు కులాలకు చెందిన స్త్రీ పురుషులు హిందూ చట్టం కింద వివాహమాడే అవకాశం వచ్చింది.అంబేడ్కర్ రాసిన రాజ్యాంగానికి విరుద్ధంగా అమలు చేసిన వక్స్ చట్టాన్ని రద్దు చేయాలని అలాగే మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రి బాయ్ ఫూలే గారికి భారత రత్న బిరుదు ను ప్రకటించాలని బహుజనసేనగా డిమాండ్ చేస్తున్నాం 1949లో అప్పటికే అఖిల భారత హిందూ స్మృతి వ్యతిరేక కమిటీ ఈ బిల్లుకు వ్యతిరేకంగా పని ప్రారంభించింది. ఈ బిల్లును వ్యతిరేకిస్తూ ఆరెస్సస్ డిల్లీలో భారీ భారింగా సభ నిర్వహించింది. 1950-51 మధ్య కాలంలో డా. అంబేడ్కర్, నెహ్రూలు హిందూ స్మృతిని పార్లమెంట్లో ఆమోదింపచేయటం కోసం ప్రయత్నించారు. కానీ నిలువెత్తు ప్రతిఘటనలతో బిల్లును పక్కన పెట్టాల్సివచ్చింది. ఇందుకు నిరసన డా. అంబేడ్కర్ మంత్రి మండలికి రాజీనామా చేశారు. భహుశా భారతదేశ చరిత్రలోనే మహిళలకు హక్కులు కల్పించాలన్న డిమాండ్ తో కేంద్రమంత్రి రాజీనామా చెయ్యటం ఇదే తొలి సంఘటన. తొలి సార్వత్రిక ఎన్నికలలో ఘన విజయం సాదించిన నెహ్రూ హిందూ స్మృతి ముసాయిదాను పార్లమెంటులో ప్రవేశ పెట్టారు. అయితే ఒకే చట్టంగా కాక హిందూ వివాహ చట్టం, దత్తత చట్టం పేర్లతో వివిధ భాగాలుగా ప్రవేశపెట్టారు. వీటిని మహిళా సభ్యులతో పాటు వివిన్ గడ్గిల్, పండిట్ ఖ్రజు వంటి సభ్యులు సమర్ధించారు. తరువాత సంస్కరణవాదులు, మితవాదులు అనివార్యంగా బలపర్చాల్సిన పరిస్తితి వచ్చింది. ఈ బిల్లులు 1955-56లో చట్టాల రూపం దాల్చాయి. అనథరం కొంత కాలానికి డా. అంబేడ్కర్ కాలధర్మం చేశారు. ఆయనకు సంతాపం ప్రకటిస్తూ నెహ్రూ, "హిందూ సమాజంలోనే అన్ని రకాల అణిచివేతతో కూడిన లక్షణాలపై తిరుగుబాటు ప్రకటించిన వ్యక్తిగా డా. అంబేడ్కర్ చరిత్రలో నిలిచిపోతారు. అంతేకాదు, హింధూ స్మృతికి సంభందించి ఆయన ప్రధర్శించిన ఆసక్తి, ఎదుర్కొన్న ఇబ్బందుల దృష్ట్యా కూడా ఆయన చరిత్రలో నిలిచిపోతారు. ఆయన జీవించి ఉండగానే ఆయన ప్రతిపాదించిన సంస్కరణల్లో అనేకం ఆయన ప్రతిపాదించిన రూపంలో కాకపోయినా వివిధ భాగాలుగా చట్ట రూపం తీసుకోవటం సంతోషకరం" అని ప్రకటించారు.అంబేడ్కర్ అందరివాడు.. యుగపురుషుడు.. భారతరత్న బిఆర్ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు.ఈ కార్యక్రమంలో బహుజన సేన జిల్లా నాయకులు కొమ్ము హరి బాబు, రాఘవేంద్ర యాదవ్, క్రిస్టియన్ నాయకులు మిథున్,నవీన్,సొట్ట రెడ్డి శేఖర్ గ్రామస్థులు :

రామచంద్ర,గంగులప్ప,అంజి,భాస్కర్,ఆనంద్, నరేంద్ర, చైతన్య, భార్గవ్,భరత్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రామసముద్రంలో శ్రీనిధి చెక్కులు పంపిణీ.

**ఎమ్మెల్యే షాజహాన్ భాష.**






మదనపల్లి, ఏప్రిల్ 15,మనం న్యూస్: రామసముద్రం మండలం హెడ్ క్వార్టర్ నందు టిటిడి కళ్యాణ మండపంలో ఐకెపి సంఘాల ఆధ్వర్యంలో జరిగిన శ్రీనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భారీ ఎత్తున మండల సమైక్య సభ్యులు మహిళలు పాల్గొని గౌరవ మదనపల్లి శాసనసభ్యులు ఎం షాజహాన్ భాషాకి ఘన స్వాగతం పలికారు... ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలకు తెలుగుదేశం పార్టీ పెద్దలు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు అనేక పథకాలను మొట్టమొదట డ్వాక్రా సంఘాలను మహిళలకు అందించారు అలాగే రేషన్ కార్డులు పింఛన్లు మూడు సిలిండర్లు ఈ పథకాలన్నీ తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిందని మహిళలకు తెలియజేశారు.. మహిళలకు ఉచితంగా 90 రోజులపాటు కుట్టు మిషన్లు శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి కల్పించే విధంగా కార్యక్రమాన్ని తయారు చేస్తామని తెలియజేశారు.... మహిళలకు అన్నీ రకాలుగా పెద్దపీట తెలుగుదేశం పార్టీ వేస్తాదని ఏడు కోట్ల రూపాయలు చెక్కును మహిళలకు శ్రీనిధికి ద్వారా అందజేశారు.

## పౌష్టికాహారంతోనే ఆరోగ్యవంతమైన జీవితం సాధ్యం...



గుడిపాల. ఏప్రిల్ 15 మనం న్యూస్ ప్రతి ఒక్కరు పౌష్టికాహారం పోషకాలు నిండిన ఆహార పదార్థాలు తీసుకోవడం ద్వారానే ఆరోగ్యవంతమైన జీవితం గడపడానికి సాధ్యపడుతుందని వసంతాపురం సర్పంచ్ రజనీకాంత్ అన్నారు మంగళవారం వసంతాపురం సచివాలయం నందు పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించారు ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ రజనీకాంత్ స్థానిక ఎంపిటిసి విజయలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యంగా పిల్లలు గర్భిణీ స్త్రీలు బాలింతలు పాలు పండ్లు తాజా కూరగాయలు ఆకుకూరలు వంటి పౌష్టిక విలువలు కూడిన ఆహారాన్ని తగినంతగా తీసుకోవాలని తద్వారానే ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనకు వీలు పడుతుందని పిలుపునిచ్చారు అనంతరం పౌష్టికాహారంతో కూడిన పదార్థాలను ప్రదర్శన చేశారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ బాల సూర్యనారాయణ వీఆర్వో శ్రీనాథ్ సచివాలయ సిబ్బంది ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన.



చౌడేపల్లి ఏప్రిల్ 15 మనం న్యూస్: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది కోలారు జాలప్ప ఆసుపత్రి దేవరాజ్ మెడికల్ కాలేజీ వారిచే శిబిరం జరిగింది60 సంవత్సరాలు పైబడిన వయో వృద్దులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు ఈ శిబిరంలో ముగ్గురు వ్యక్తులు ఆపరేషన్కు సెలెక్ట్ అయినట్లు డాక్టర్ పవన్ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమంలో కంటివైద్య నిపుణులు డా.రోహిత్ రెడ్డి డా. ఆర్చలారెడ్డి జాలప్ప ఆసుపత్రి పి హెచ్ సి సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రాము గుప్తా జన్మదిన వేడుక



శ్రీకాళహస్తి, ఏప్రిల్ 15,మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి రాము గుప్తా జన్మదిన %శీ% ను మంగళవారం ఘనంగా నిర్వహించారు. శ్రీకాళహస్తి మెడికల్ అసోసియేషన్ సభ్యుల సమక్షంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ సభ్యులుఆనంద్ గుప్తా, అమరా జనార్దన్ రావు, మధు సూదన్ రావు, కొండేటి గోపాల్, కార్తీక్ రెడ్డి, చరణ్, ప్రకాష్, శ్రీనివాసులు, నెహ్రూ, నరేష్, చక్రపాణి, సూర్య, బద్రి నారాయణ,శివ, జ్ఞాన సాయి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ఉద్దేశంగా అధికారులు పనిచేయండి: ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం.



సత్యవేడు, ఏప్రిల్ 15,మనం న్యూస్. ప్రజల సమస్యల పరిష్కారమే ప్రధాన ఉద్దేశంగా అధికారులు పనిచేయాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. పిచ్చాటూరు యం కె టి కళ్యాణమండపం లో ఏడు మండలాల ఎంపీడీవోలం ,ఏపీవోలు, ఏపీఎంలు, పశువైద్యాధికారలతో ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగాఎమ్మెల్యేమాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలు గోకులం షెడ్డు,సబ్సిడీ లోన్స్ వంటి అనేక రకాలైన సంక్షేమ పథకాలను ప్రజల దృష్టికి తీసుకువెళ్లి ప్రజలకు సేవ చేయాల్సిన బాధ్యత అదుకారులపై ఉందన్నారు. ప్రతి అధికారి ప్రజల నుంచే వచ్చే సమస్యలను పరిష్కార దశంగా అడుగులు వేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఏడు మండలాల అధికారులు పాల్గొన్నారు.



## వార్షిక ప్రణాళిక సర్వేను త్వరగా పూర్తి చేయండి

**వెలుగు ఏపిఎం డాక్టర్ డాంగే యాదవ్.**

సత్యవేడు, ఏప్రిల్ 15,మనం న్యూస్. జీవనోపాదులకు సంబంధించి వార్షిక ప్రణాళిక సర్వేను త్వరగా పూర్తి చేయాలని సత్యవేడు గ్రామీణాభివృద్ధి సంస్థ( వెలుగు) ఏపిఎం డాక్టర్ డాంగే యాదవ్ కోరారు.మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల మహిళా సమైక్య తొలి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ డాంగే యాదవ్ మాట్లాడుతూ జీవనోపాదులు పెంచేలా వార్షిక ప్రణాళిక రూపొందించాలన్నారు.అలాగే బ్యాంకులో తీసుకున్న లింకేజీ రుణాలను సక్రమంగా చెల్లించాలన్నారు.దీంతోపాటు సిఐఎఫ్,ఉన్నతి,శ్రీనిధి వంటి రుణాలు గడువుకు లోపు చెల్లించాల్సి ఉందన్నారు.మహిళా రైతు గ్రూపు ఏర్పాటును వేగవంతం చేయాలన్నారు. స్వయం ఉపాధిపై ఆధారపడ్డ వారికి 40 వేల రూపాయలు రుణం మంజూరు చేస్తామన్నారు.అలాగే ఈజీ మార్ట్పై కూడా దృష్టి సారించాలని ఆయన కోరారు.ఏదేమైనా మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావడమే లక్ష్యంగా పనిచేయాల్సి ఉందన్నారు.ఇందుకు అనుగుణంగానే వార్షిక ప్రణాళిక ఉండాలని ఆయన సూచించారు.సమావేశంలో వెలుగు కోఆర్డినేటర్లుశివకుమార్,పురుషోత్తం,పుల్లయ్య,మధుసూదన్ రెడ్డి, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు కోటీశ్వరి, అకౌంటెంట్ కాంచన, పలువురు వివో సంఘం లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన



కలికిరి ఏప్రిల్ 15 మనం న్యూస్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యదర్శి సీ సురేందర్ రెడ్డి మండల అధ్యక్షులు వై ఆదినారాయణ రెడ్డి అధ్యక్షతన మంగళవారం స్థానిక షాదీ మహల్లో అమెరికన్ లేజర్ ఐ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. 110 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. 60 మంది కంటి ఆపరేషన్లకు ఎంపిక చేశారు వీరికి ఉచితంగా చికిత్సలు చేయబడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీఐ రెడ్డి శేఖర్ రెడ్డి పెన్షనర్స్ ల పితామహుడు నకార చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగుల సంఘం చేస్తున్న ప్రజాహిత కార్యక్రమాలను అభినందించారు. కవి రచయిత వేంపల్లి అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా మానవీయ కోణంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం చేస్తున్న ప్రజాహిత సేవా కార్యక్రమాలను కొనియాడారు వృద్ధాప్యంలో కన్న బిడ్డల నిరాదరణకు గురవుతున్న తల్లిదండ్రుల శ్రేయస్సుకు స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆప్తమాలజిస్టులు బి. నాగార్జున, ఏ. వాణీ, విష్ణు, మరియు సంఘం సభ్యులు జయరాం నారాయణమూర్తి ఎన్ కృష్ణారెడ్డి కాంతమ్మ నారాయణరెడ్డి సరోజమ్మ రమణ బివి రమణ తదితరులు పాల్గొన్నారు

## ఫోక్సో కేసులో ముద్దాయి అరెస్ట్.

కలికిరి ఏప్రిల్ 15 మనం న్యూస్:కలికిరి మండలం గుట్ట పాలెం గ్రామం జంగంపల్లి హరిజనవాడలో 14 ఏళ్ల మైనర్ బాలికపై 63 ఏళ్ల వృద్ధుడు అత్యాచారం చేసిన ఘటనలో కలికిరి పోలీస్ స్టేషన్ లో ఫోక్సో కేసు నమోదైన విషయం విధితమే ఈ కేసులో ఎట్టకేలకు ముద్దాయిని మంగళవారం మదనపల్లిలో అరెస్ట్ చేసినట్లు స్థానిక సీఐ రెడ్డి శేఖర్ రెడ్డి తెలిపారు ఆయన తెలిపిన వివరాల మేరకు మదనపల్లి తట్టివారి పల్లి లో ఎస్ డి పి ఓ మదనపల్లి ఇంచార్జ్ ఎస్డిపిఓ రాయచోటి ఆధ్వర్యంలో కలికిరి పోలీసులు మంగళవారం అరెస్ట్ చేసి వాల్మీకిపురం కోర్టులో హాజరుపరిచారు జడ్జి 14 రోజుల రిమాండ్ విధించినట్లు వారు తెలిపారు.

## ఇంటర్ ఫలితాలలో మెరిసిన కెజిబివి ఆణిముత్యాలు

**కేజీబీవీ విద్యార్థులను ఆధ్యాపక సిబ్బందిని అభినందించిన ఎంఈఓ లు**



శాంతిపురం మండలం ఏప్రిల్ 15 మనం న్యూస్: శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో శాంతిపురం మండల పరిధిలోని కడపల్లి వద్ద ఉన్న కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ విద్యార్థినులు ఉత్తమ ఫలితాలతో విజయ దుందుభి మోగించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఫలితాలలో ఆ కళాశాలకు చెందిన 34 మంది విద్యార్థినులు పరీక్షలకు హాజరై 34 మంది 100% ఉత్తీర్ణతతో పాసయ్యారు. వీరిలో 1000 మార్కులకు గాను బి.మాధవి 960, సంధ్యారాణి 940, గీతాంజలి 934 మార్కులు సాధించారు. కాగా ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాలలో 39 మంది పరీక్షలకు హాజరు కాగా 38 మంది పాసయ్యారు. 97% ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 500 మార్కులకు గాను ఎల్. ఎస్. దీప 481, టి.ఆర్తి 480, వి. జీవిత 478,వి. శిరీష 478, మార్కులు సాధించారు. శాంతిపురం మండల పరిధిలో ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన కేజీబీవీ ఆధ్యాపక బృందానికి విద్యార్థులు శుభాభినందనలు అందజేస్తూ ఎంఈఓ 1 ఎంఎస్ చంద్రశేఖర్, ఎంఈఓ 2 తీగల వెంకటయ్యలు వారిని సంబంధించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## "నేటి బాలలే రేపటి భావి భారత సమాజ నిర్మాణ సారథులు"

(మొదటి పేజీ తరువాయి)



శక్తి ని వెలికి తీయడానికి.. గ్రేట్ విజన్ సొసైటీ ద్వారా నిర్వహింపబడుతున్న విద్యా దీపం కార్యక్రమం ప్రధాన పాత్ర పోషిస్తున్నదని ఏ బిడ్డ కూడా నేటి వేగవంతమైన సమాజంలో సెల్ ఫోన్లకు బానిస కాకుండా టీవీలకు అతుక్కుపోకుండా... సాయంకాలం పూట 5:00 నుంచి 7:30 దాకా వారికి గుణాత్మకమైన విద్యను అందించడమే ధ్యేయంగా కొనసాగుతున్న ఈ కార్యక్రమానికి ఎంతోమంది స్వాగతిస్తూ అభినందిస్తున్నారని...అన్నారు. చిత్రలేఖనంలో ప్రతిభా పాటవాలు చిరంజీవి నీహ,నిహారిక లు ప్రదర్శిస్తున్న చిన్నారులకు కితాబు నిస్తూ... పిల్లలను వారిలో ఉన్న అంతర్గత సృజనాత్మక శక్తిని వెలికి తీయడానికి ఒక ఉపాధ్యాయురాలుగా తమ వంతు కృషి తాము చేయాలని ప్రసన్నకుమారికి సూచన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రేట్ విజన్ సొసైటీ కోఆర్డినేటర్ అశోక్ నాయక్ ఉపాధ్యాయుని ప్రసన్నకుమారి భాస్కర్ నాయక్ మరియు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యలను తక్షణమే పరిష్కరించండి..!

**ఎంపీపీ యుగంధర్ రెడ్డి**

**స్టేట్ ఫస్ట్ ర్యాంకర్ అక్షయ కు,మండల సర్వసభ్య సమావేశంలో వెల్లువెత్తిన ప్రశంసలు**

**ఉపాధి, విద్యుత్,రెవెన్యూ సమస్య ల పై ఏకరువు పెట్టిన సభ్యులు**

**కూటమీ శ్రేణుల తీరుపై ధ్వజమెత్తిన ప్రజాప్రతినిధులు.... అంతర్మథనంలో అధికారులు**





చిన్నగొట్టిగల్లు ఏప్రిల్ 15 మనం న్యూస్: తాగునీటి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎంపీపీ యుగంధర్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఎంపీపీ యుగంధర్ రెడ్డి అధ్యక్షతన చిన్నగొట్టిగల్లు మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఎంపీపీ యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెల 12న వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో జూనియర్ బైపిసి విద్యార్థి,శాంతినగర్ కు చెందిన పాటూరి అక్షయ 436/440 మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ ను కైవసం చేసుకోవడం చిన్నగొట్టిగల్లు మండలానికే గర్వకారణమన్నారు.అక్షయ భవిష్యత్తులో మరింతగా రాణించాలని కోరడంతో మండల అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు కరతాల ధ్వనులతో తమ అభినందనలు తెలిపారు. అనంతరం వెటర్నరీ డాక్టర్ స్రవంతి మాట్లాడుతూ రైతులకు 279 మినీ గోకులాలు, 84 నీటి తొట్టిలు మంజూరు చేసినట్లు తెలిపారు. దీనిపై దేవరకొండ సర్పంచ్ విజయ్ కుమార్ స్పందిస్తూ అనర్హులకు కూడా మినీ గోకులాలను మంజూరు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఉపాధి హామీ నిధులతో అడ్డగోలుగా కూటమిశ్రేణులు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. ఆయా పంచాయతీలలో అమలవుతున్న సంక్షేమ పథకాలను ప్రారంభించడానికి స్థానిక సర్పంచులు కూడా ఆహ్వానం అందడం లేదని దిగవూరు సర్పంచ్ శంకర్ రెడ్డి పై అసహనం వ్యక్తం చేశారు. తాము ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులమని అధికారులకు గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వంలో అధికారులు కనీసం ప్రోటోకాల్ కూడా అమలు చేయకపోవడం దారుణమన్నారు. రెవెన్యూ డిప్యూటీ తాసిల్దార్ వాసు దేవ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న భూ సర్వే ను రైతులు సద్విని యం చేసుకోవాలన్నారు. సర్పంచ్ శంకర్ రెడ్డి విద్యుత్ సమస్యలపై స్పందిస్తూ రెండు లక్షల 70 వేలకు పైగా విద్యుత్ స్తంభాల కోసం ఖర్చు చేశామని అయితే వాటిని ఇంకా పూర్తిస్థాయిలో తమకు అందించలేదని వాపోయారు. భాకరాపేట సంక్షేమ హాస్టల్ కు అధిక మొత్తంలో కరెంటు చార్జీలను పెంచారని విద్యుత్ శాఖ అధికారులపని తీరు పై వార్డెన్ అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ సుహాసిని మాట్లాడుతూ మండలంలో అసంపూర్తిగా ఉన్న అంగన్వాడి భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కోరారు. మెడికల్ సూపర్వైజర్ అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందువలన వడదెబ్బ వచ్చే ప్రమాదం ఉందని వివరిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఏపీఎం స్వర్ణలత మాట్లాడుతూ మహిళా గ్రూప్ సభ్యులకు రుణాలను అందించడమే కాకుండా, మహిళా సాధికారత కోసం స్వయం ఉపాధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఒక వైపు అధికార పార్టీ నాయకులు ఒత్తిళ్ళు, మరో వైపు ప్రతి పక్షం నాయకులు పదవీ భాద్యతలు తో ఎటూ కానీ పరిస్థితులలోఅధికారులు అంతర్మథనంలో కొట్టుమిట్టా డుతుండడం దయనీయం గా మారింది.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి స్వరూప రెడ్డి, ఎంపీడీవో గిడ్డయ్య, ఏ ఓ సతీష్ కుమార్, డిప్యూటీ ఎంపీడీవో సోమశేఖర్ రెడ్డి,హెచ్ ఓ శివకుమారి, పంచాయతీ రాజ్ ఏఈ ప్రకాష్ రెడ్డి,ఉపాధి ఏపీవో భార్గవి,వైస్ ఎంపీపీ దామోదర్ రెడ్డి సర్పంచ్ లు శంకర్ రెడ్డి, సాకిరి భూపాల్, మనోహర్, ఎంపీటీసీ లు మండల కో ఆప్షన్ సభ్యులు ఆన్వర్ భాష తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నివారణ కోసం సమావేశమైన ఈగల్ టీం

(మొదటి పేజీ తరువాయి)

తల్లిదండ్రుల కోసం ప్రత్యేక సమావేశం

మాదకద్రవ్యాల రకాలు వాటి ప్రభావాలు మరియు దుర్వినియోగం యొక్క సంకేతాలపై శిక్షణ ఇవ్వడం

మాదకద్రవ్యాల సమస్యలతో బాధపడుతున్న విద్యార్థులను గుర్తించడం మరియు వారిని ఎలా సంప్రదించాలో నేర్పించడం విద్యార్థులకు తగిన సహాయక వ్యవస్థలకు ఇలా రెఫర్ చేయాలో శిక్షణ ఇవ్వడం పాఠశాలలో మాదకద్రవ్యాల నివారణ కార్యక్రమాలను అమలు చేయడంలో ఉపాధ్యాయుల పాత్రను వివరించడం మాదకద్రవ్యాల వినియోగం యొక్క ప్రమాదాలు మరియు దాని ప్రారంభ సంకేతాల గురించి తెలియజేయడం పిల్లలతో ఎలా మాట్లాడాలి. మరియు వారి మాటలు ఎలా వినాలి అనే దానిపై మార్గదర్శకత్వం ఇవ్వడం కుటుంబంలో మాదకద్రవ్యాల నివారణకు తీసుకోవలసిన చర్యలు గురించి చర్చించడం పిల్లలకు మద్దతు ఇవ్వడానికి అందుబాటులో ఉన్న వనరుల గురించి తెలియజేయడం విద్యార్థులకు మాదకద్రవ్యాల దుర్వినియోగం యొక్క హానికరమైన ప్రభావాల గురించి అవగాహన కల్పించడానికి తరగతులు మరియు కార్యకలాపాలు నిర్వహించడం ఆరోగ్యకరమైన జీవనశైలిని మరియు సానుకూల ప్రవర్తనలను ప్రోత్సహించడం మాదకద్రవ్యాల ఒత్తిడిని ఎదుర్కోవడానికి నైపుణ్యాలను అభివృద్ధి చేయడం పాఠశాలలో ఒక సహాయక మరియు సురక్షిత వాతావరణాన్ని సృష్టించడం పాఠశాలలు , తల్లిదండ్రుల సంఘాలు, ఆరోగ్య సంరక్షణ సంస్థలు మరియు మాదకద్రవ్యాలు నివారణ ఏజెన్సీల మధ్య బలమైన సంబంధాన్ని ఏర్పరచుకోవడం సమాచారం మరియు ఉత్తమ పద్ధతులను పంచుకోవడం కోసం ఒక వేదికను సృష్టించడం విద్యార్థులకు సమగ్రమైన మద్దతు అందించడం కోసం కలిసి పనిచేయడం కార్యాచరణ ప్రణాళిక యొక్క ప్రభావాన్ని క్రమం తప్పకుండా పర్యవేక్షించడం ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల నుండి అభిప్రాయాన్ని సేకరించడం ఈ కార్యాచరణ ప్రణాళికను అమలు చేయడం ద్వారా విద్యాసంస్థలు విద్యార్థులలో మాదకద్రవ్యాల వినియోగాన్ని గుర్తించడానికి మరియు నిరోధించడానికి ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులను శక్తివంతం చేయగలవు. తద్వారా ఆరోగ్యకరమైన మరియు సురక్షితమైన విద్యా వాతావరణాన్ని సృష్టించగలుగుతాం.మాదకద్రవ్యాల వినియోగం అనేది వ్యక్తులు మరియు సమాజం రెండింటిపై తీవ్రమైన ప్రభావం చూపే ఒక క్లిష్టమైన సమస్య కావున మాదకద్రవ్యాల విషయంలో ఎప్పటికప్పుడు కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ (పరిపాలన యం. వెంకటాద్రి ఓ ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా డీఈఓ కె .సుబ్రహ్మణ్యం, డియం %ఢ% హెచ్ ఓ. జి. ఉషాశ్రీ, రాయచోటి జైల్స్ సూపరింటెండెంట్. ఉమామహేశ్వరరావు అసిస్టెంట్ డైరెక్టర్ ఆర్వీ .కృష్ణకిషోర్, డ్రగ్స్ ఇన్స్పెక్టర్ ఎస్. జయరాముడు, ఎక్సైజ్ సూపరింటెండెంట్. జి మధుసూదన్, జిల్లా పంచాయతీ అధికారి ఎస్ మస్తాన్ వలీ, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ యం. తులసిరామ్, సైబర్ సెల్ సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి, .ఈగల్ సెల్ నెంబర్ ఎస్. ప్రతాప్ పాల్గొన్నారు.

# ఘాట్ రోడ్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు

**అమ్మవారి సన్నిధిలో చక్రం తిప్పుతున్న హరిలోరంగ హరి...**



విజయవాడ ఏప్రిల్ 15 : దుర్గగుడిలో ఏదైనా సంఘటన జరిగితేనే స్పందిస్తారనే విధంగా ఇక్కడున్న అధికారులు వ్యవహరిస్తున్నారు. మంగళవారం ఘాట్ రోడ్లో బంగారం చోరీకి గురైందని ఫిర్యాదు పై సీసీ కెమెరాలు లేకపోవడంతో ఆ ప్రాంతంలో అప్పటికప్పుడు సీసీ కెమెరాలను సిబ్బంది ఏర్పాటు చేయడం జరిగింది. సాక్షాత్తు కమిషనర్ హోదాలో ఈవో సీటు లొ కూర్చున్న వారికే తలనొప్పులు తీసుకువచ్చే విధంగా పాతుకుపోయిన ఈవో పెషి లొ సిబ్బంది, కొంతమంది అధికారులు పక్క దారి పట్టిస్తూ విమర్శలు ఎదుర్కొనే విధంగా చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. అమ్మవారి సన్నిధిలో ఎంత మంది విధులు నిర్వహిస్తున్నారు కొంతమందికి గత కొన్నాళ్లు గా జీతాలు చెల్లించడం లేదని విషయం ఈవో రామచంద్ర మోహన్ కు తెలుసా అనే విషయాలు సైతం ఇప్పుడు చర్చకు వస్తున్నాయి. కీలకమైన పరిపాలన విభాగంలో ఎవ్వరెవరు ఎక్కడెక్కడ పని చేస్తున్నారు అందుకు సంబంధించిన సమగ్ర సమాచారం శాశ్వత ఉద్యోగులు తాత్కాలిక ఉద్యోగులు అవుట్సోర్సింగ్ ఉద్యోగులు ఇతర అన్ని విభాగాలు పనిచేసే ఉద్యోగాల సమాచారం ఈ సమయానికి ఇప్పుడు పరిపాలన విభాగంలొ ఉందా? అనే విషయం ఆరా తీయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని కమిషనర్ హోదాలో ఉన్న ఈవో కు ఆలయ ఉద్యోగులు గుర్తు చేస్తున్నారు. గతంలో చోటు చేసుకుంటున్న సంఘటన దృష్ట్యా ప్రక్షాళన చేసి ఆలయ అభివృద్ధికి కృషి చేద్దామని కమిషనర్ హోదాలో ఉన్న ఈవో రామచంద్ర తపిస్తున్నారు. అయితే ఆయనకు సహకరిస్తున్నట్టుగా ఉంటూనే కొంతమంది ఆయనను పక్కదారి పట్టిస్తున్నారని ప్రచారం జరుగుతోంది. అమ్మవారి సన్నిధిలో గత ఈవోలను సైతం ఈవోలుకు అత్యంత సన్నిహితంగా ఉండే ఈవో పేషీ లోని సిబ్బంది పక్కదారి పట్టించి చివరకు వారు విమర్శలు పాలయ్యే విధంగా చేసిన ఘటనలు ఉన్నప్పటికీ అదే సిబ్బందిని నేటికీ కొనసాగిస్తున్న తీరు పై ఉద్యోగుల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. అసలు పారిశుధ్య విభాగం లో ఎంత మంది పనిచేస్తున్నారు, ఆ సిబ్బంది ఎన్ని గంటలు పని చేస్తున్నారు ఆ సిబ్బంది పర్యవేక్షణ, పూర్తిస్థాయిలో ఆ సిబ్బందిపై పర్యవేక్షణ కొండమీద అంతా తనదే అని గతంలో సజ్జల రామకృష్ణారెడ్డి పేరు చెప్పుకొని తన ఎదురులేదని చెప్పుకున్న ఆ కాంట్రాక్టర్ ఇప్పటికీ దేవస్థానంలో తన మనుషుల్ని తనకు కావాల్సిన చోట వేయించుకుంటున్నారంటే పాలన ఏ విధంగా ఉంది.. కమిషనర్ హోదాలో ఉన్న ఈవో ఈ అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించాలని ఉద్యోగులు మనవి చేస్తూనే ఉన్నారు.

అప్పుడేమో తాడేపల్లి సజ్జల ఆఫీస్ పేరు చెప్పి ఆ కార్యాలయం నుంచి ఫోన్లు చేయించుకుని ఇప్పుడేమో మంగళగిరి కార్యాలయం అదే వ్యక్తి అదే కాంట్రాక్టర్ ఇప్పటికీ పారిశుధ్యమంతా ఆయన చేతుల్లోనే... ఇలా ఎంతమంది వీరి ట్రాప్ లో పడితే గతంలో పాలకులు ఏ విధంగా అయితే ఆరోపణలు ఎదుర్కొన్నారు ఇప్పుడు ఉన్న పాలకులు ఇటువంటి కాంట్రాక్టర్ను ఏ విధంగా సమర్థిస్తారో.. ప్రక్షాళన చేయడంలో దిట్టగా పేరు గాంచిన రామచంద్ర ఈ అంశాలపై సమగ్ర పూర్తి వివరాలు సేకరించుకుని అమ్మవారి భక్తులకు మరింత మెరుగైన మౌలిక సదుపాయాలు వసతులు కల్పిస్తారని అమ్మవారి భక్తులు ఆశిస్తున్నారు. ఇప్పటికైనా ఇటువంటి సంఘటనన్నిటిని బేరీజు వేయించుకుని దుర్గగుడిని ప్రక్షాళన చేసి కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని భక్తులు కోరుతున్నారు.

# ప్రజల ఆలోచనలకు దర్పణం పట్టేలా కేబినెట్ నిర్ణయాలు

**ఎవరికీ అన్యాయం జరగకుండా అన్ని వర్గాలకు సమాన అవకాశాలు**

**అధికారపక్షంపై దుష్ప్రచారాలు చేయాలన్న ప్రతిపక్షం ఆటలు ఇక సాగవు**

**కులాలు, మతాలు, వర్గాలుగా ప్రజలను విడదీసి రెచ్చగొట్టడం ప్రతిపక్షానికి సరికాదు**

**కూటమి ప్రభుత్వంతో రాష్ట్రం సమగ్రాభివృద్ధి**

**రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్**



విజయవాడ ఏప్రిల్ 15 ఎవరికీ అన్యాయం జరగకుండా అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాలని, అన్ని వర్గాలను సమానంగా చూడాలన్న సదుద్దేశంతో కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. మంగళవారం కేబినెట్ సమావేశం అనంతరం వెలగపూడి సెక్రటేరియట్ లోని పబ్లిసిటీ సెల్ లో రాష్ట్ర మంత్రులు నిమ్మల రామానాయుడు, వంగలపూడి అనిత, డోలా బాలవీరాంజనేయస్వామిలతో కలిసి మంత్రి కందుల దుర్గేష్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా దామాషా పద్ధతిలో ఎవరెవరికి ఏ రకమైన ప్రయోజనాలు కల్పించాలన్న ఆలోచనకు రూపమే కేబినెట్ లో తీసుకున్న నిర్ణయం అన్నారు. గడిచిన ఐదేళ్లలో గాడి తప్పిన రాష్ట్రాన్ని తిరిగి పట్టాలెక్కించేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. గతంలో నియంతృత్వం, కక్షసాధింపు తప్ప మరే ఆలోచన చేయని గత ప్రభుత్వానికి , అందరికీ మంచి చేయాలన్న ఆలోచన, అందరినీ సమాన భాగస్వామ్యులను చేస్తూ ప్రజాస్వామిక విధానంలో పరిపాలన చేస్తున్న నేటి ప్రభుత్వానికి తేడాను ప్రజలు గమనించాలన్నారు.

కూటమి ప్రభుత్వం క్రమం తప్పకుండా కేబినెట్ సమావేశాలు నిర్వహించడం ద్వారా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని ఎలా అమలు చేస్తుందన్న విషయాన్ని ఎప్పటికప్పుడు తెలుపుతుందన్నారు. తద్వారా ప్రజల ఆలోచనలకు దర్పణం పట్టే అవకాశం ఉందన్నారు. అంతేగాక ప్రజలకు అవసరమైన అంశాలను ప్రధానంగా చర్చించి రూపకల్పన చేసేందుకు కేబినెట్ సమావేశాలు దోహదపడుతున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం మంత్రివర్గ సహచరులతో చర్చించి ప్రజాస్వామిక విధానంలో రాష్ట్రంలో పరిపాలన కొనసాగిస్తున్న విషయాన్ని మీడియా ద్వారా ప్రజలు ప్రతి ఒక్కరూ తెలుసుకుంటున్నారని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. గత ప్రభుత్వం ప్రజాస్వామిక విధానాలకు నీళ్లొదిలేసి నాలుగు గోడల మధ్య నిర్ణయించుకున్న పరిస్థితులకు భిన్నంగా నేడు ప్రజల ఆలోచనలను దృష్టిలో పెట్టుకొని ఏ రకమైన కార్యక్రమాలను చేపట్టడం ద్వారా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించవచ్చన్న విధానంలో సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు చూపిస్తున్న చొరవ రాష్ట్రానికి శుభసూచకమని ప్రతి ఒక్కరూ భావిస్తున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల వారికి న్యాయం చేయాలన్న ఆలోచనతో, అవకాశాలు లభించక వెనకబడిపోతున్న వర్గాలకు సరైన అవకాశాలు కల్పించడం ద్వారా సమాజంలో వారిని సమున్నత స్థానంలో నిలబెట్టేందుకు శ్రీకారం చుట్టిన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని ఈ సందర్భంగా తెలిపారు. పర్యాటకం, పర్యావరణం, గ్రామీణాభివృద్ధి, కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లో రైతుల ఖాతాల్లో సొమ్ము జమ చేయడం, నాణ్యమైన ఎరువుల సరఫరా, ప్రకృతి వ్యవసాయం పెంపొందించడం తదితర అంశాలతో ప్రభుత్వం కొత్త పుంతలు తొక్కుతోందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.

అందరికీ ఆమోదయోగ్యమైన పరిపాలనను కూటమి ప్రభుత్వం అందిస్తున్న నేపథ్యంలో ప్రతిపక్షాలు అనవసరమైన అంశాలను భూతద్దంలో చూపించి, దుష్ప్రచారాలు చేస్తూ రాద్ధాంతం చేస్తోందన్నారు. ఇది ఎంతమాత్రం సరికాదని హెచ్చరించారు. మనుషులను కులాలు, మతాలు, వర్గాలుగా విడదీసి ఏదో రకంగా ప్రభుత్వాన్ని దుమ్మెత్తిపోయడం విపక్షానికి పరిపాటిగా మారిందన్నారు. మూడు ప్రధాన పార్టీల సమన్వయంతో నడిచే ప్రభుత్వంపై విష ప్రచారం చేయడం తగదన్నారు. అన్ని కులాలు, మతాలను సమానంగా చూసే ప్రభుత్వమిది అన్నారు. అధికారపక్షంపై విపక్షం ఎంత బురదజల్లాలనుకున్నా ప్రజలు విశ్వసించే పరిస్థితిలో లేరని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ తెలిపారు. కూటమి ప్రభుత్వంతో రాష్ట్రం సమగ్రాభివృద్ధి చెందుతోందన్నారు. ప్రతిపక్ష నాయకులు తలక్రిందులుగా తపస్సు చేసినా, లేని విషయం ఉన్నట్లుగా చిత్రీకరించినా, సూటిపోటి మాటలతో బురద జల్లినా, ప్రజలను భ్రమింపజేయాలని చూసినా ఇకపై వారి ఆటలు సాగవని మంత్రి కందుల దుర్గేష్ ఘాటుగా హెచ్చరించారు.

# బ్యాంకు రెడ్డప్ప సేవలకు దక్కిన అరుదైన గౌరవం.






చౌడేపల్లి ఏప్రిల్ 15 మనం న్యూస్: ఆరు దశాబ్దాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర బ్యాంక్ ఉద్యోగులు యూనియన్ సహకార బ్యాంకు ఉద్యోగుల ట్రేడ్ ఉద్యమ ము కొన్ని జ్ఞాపకాలు గుర్తు చేసుకోవటం 60వ డైమండ్ జూబ్లీ సెలబ్రేషన్ విజయవాడ లో రెండు రోజులు ఘనంగా జరగడం జరిగింది . ఈ సమావేశం సంఘ వ్యవస్థాపకులు కామ్రేడ్ సిహెచ్ మాధవరావు సెలబ్రేషన్ ఆహ్వాన కమిటీ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే సిపిఐ రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ మాజీ ఆప్కాబ్ చైర్మన్ టీడీ జనార్ధన్ మరియు ఝాన్సీ రాణి ఆంధ్రప్రదేశ్ సహకార కేంద్ర బ్యాంక్ ఉద్యోగస్తుల యూనియన్ వైస్ చైర్మన్ మరియు ఏఐటిసి రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ వెలుగురి రాధాకృష్ణమూర్తి సంఘ చైర్మన్ తోటరామారావు ముఖ్య అతిథులుగా ఏ ఐ బి ఇ ఏ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ వెంకటాచలం సభాధ్యక్షులు మీ రాంబాబు ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యదర్శి సహకార కేంద్ర బ్యాంకు ఉద్యోగస్తుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సభను ఉద్దేశించి ప్రసంగించారు సహకార బ్యాంకు రైతులకు ఎంతో సేవ చేయాలని వడ్డీ తగ్గించేందుకు రెండు అంచుల విధానం తేవాలని సిపిఐ రాష్ట్ర అధ్యక్షులు రామకృష్ణ మాజీ ఆప్ కబ్ చైర్మన్ టీడీ జనార్ధన్ గారిని కోరారు వారు రెండు అంచుల విధానం గురించి అతని పాలకవర్గంలో తీసుకున్న నిర్ణయాలు సభలో వివరించి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్చించి తీసుకొస్తామని సభలో హామీ ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా 60 సంవత్సరాలు డైమండ్ జూబ్లీ సెలబ్రేషన్ 68 సంవత్సరంలో సంఘానికి సేవ చేసిన మాజీ ఉద్యోగస్తులకు బిఎస్ రాంబాబు సంఘ ప్రధాన కార్యదర్శి రవికుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ నారాయణరెడ్డి తెలంగాణ సహకార బ్యాంకు ఉద్యోగస్తులు యూనియన్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి జనార్ధన్ తోట రామారావు ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాలు జరిగాయి ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ రిటైర్ మేనేజర్ బ్యాంక్ రెడ్డప్ప సంఘ నాయకులు వారు చేసిన సేవలను గుర్తించి ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా యూనిట్ అధ్యక్ష కార్యదర్శి రఘుబాబు గంగిరెడ్డి సురేష్ గణేష్ 60 మంది సిబ్బందితో సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గాలి వానతో నష్టపోయిన రైతులను ప్రభుత్వ ఆదుకోవాలి



రామపురం ఏప్రిల్ 15 మనం న్యూస్ రామాపురం మండలం లో నిన్ను కురిసిన గాలివానతో నష్టపోయిన రైతాంగానే వెంటనే ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమళ్ళ రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మండలంలో గాలివాన ప్రభావం తో నష్టపోయిన పంటలను మంగళవారం రంగారెడ్డిపరిశీలించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్నటి దినము కురిసిన అకాల గాలివాన దెబ్బకు దశాబ్దాల మామిడి చెట్లు నేలకొరిగాయని టన్నులలో మామిడికాయలు రాలిపోయాయని రైతుకు అపార నష్టాన్ని కలిగిందని ఆవేదన వ్యక్తం చేశారు ఈ ప్రాంతంలో వర్షాలు సక్రమంగా కురువక రైతాంగం మామిడి తోటల ను బిడ్డలను పెంచుకున్నట్లు పెంచుకున్నారని అలాంటి చెట్లు వేర్లతో సహా నేలకు ఒరిగి పోయిన మామిడి చెట్లనుచూసి రైతులు బిడ్డలను పోగొట్టుకున్న తల్లిదండ్రుల రోధిస్తూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు బోర్ల కింద సాగుచేసిన పొద్దు తిరుగుడు వరి పంటలు నేలమట్టం అయ్యాయని మండలంలోని వ్యవసాయ శాఖ ఉద్యానవన శాఖ రెవెన్యూ శాఖ అధికారులు గ్రామాలలో పర్యటించి పంట నష్టాన్ని గుర్తించి ప్రభుత్వానికి నివేదిక పంపాలన్నారు రైతులకుసబ్సిడీ ఇన్సూరెన్స్ అదేవిధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు పంటల బీమా అన్నదాత సుఖీభవ వెంటనే మంజూరు చేసి రైతులకు ఖాతాలో జమ చేసి నష్టపోయిన రైతులు ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఆయన వెంట రైతు సంఘం నాయకులు షబ్బీర్ భాష శివారెడ్డి లక్ష్మిరెడ్డి కిరణ్ రెడ్డి పురుషోత్తం రెడ్డి రామ్మోహన్ మదన యువరాజు రైతులు పాల్గొన్నారు.

### దండు వారి పల్లె దారి సమస్యను

# పరిష్కరించాలని కలెక్టరేట్ వద్ద సిపిఐ (ఎం ఎల్) లిబరేషన్ ఆధ్వర్యంలో ధర్నా





రాయచోటి ఏప్రిల్ 15 మనం న్యూస్అన్నమయ్య జిల్లా: తంబళ్లపల్లె మండల పరిధిలోని ఎద్దుల వారి పల్లె గ్రామం దండు వారి పల్లె దారి సమస్యను వెంటనే పరిష్కరించాలని సిపిఐ (ఎం ఎల్)లిబరేషన్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ జిల్లా కమిటీ సభ్యులు భీమవరం వెంకటేష్ లు డిమాండ్ చేశారు మంగళవారం అన్నమయ్య జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తంబళ్లపల్లె మండలం ఎద్దుల వారి పల్లె గ్రామం దండు వారి పల్లె లో ఉన్న వై క్రిష్ణమ్మ ఆమే కుమారుడు వై రమేష్ రెడ్డి లు కలసి దారిని ఆక్రమించారని ఊరు రైతులు అందరు కలిసి గతంలో తంబళ్లపల్లె తహశీల్దార్ గారి కి వినతి పత్రాలు సమర్పించారు కానీ సమస్య పరిష్కారం కాలేదని దండు వారి పల్లె ప్రజలు వాపోయారని అన్నారు దండువారి పల్లె లో దాదాపు 200 కుటుంబాలు పైగా ఉన్నాయన్నారు 500 మీటర్లు పొడవు దారి సదరు వై క్రిష్ణమ్మ మరియు కుమారుడు వై రమేష్ రెడ్డి లు వీరి పొలం ఆనుకోని ఉన్న ప్రభుత్వ బూమిలో ఉన్న దారిని ఆక్రమించడం వలన రైతులు వ్యవసాయ పొలాలకు పోవడానికి చాల ఇబ్బందులు పడుతున్నారు అన్నారు అన్యాయంగా ఊరికి ఉండవలసిన ప్రభుత్వ చెర్వు క్రింద దారిని ఆక్రమించి ఈ రకంగా ఇబ్బందులు పెడుతున్నారుఅన్నారు వెంటనే వారి పైన చర్యలు తీసుకోని దండు వారి పల్లె దారి సమస్యను పరిష్కరించాలని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ గారి కి వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో బి వెంకటేష్ దండువారి పల్లె రైతులు పి శంకరయ్య మల్లికార్జున పి కుమార్ సిద్దయ్య శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# వికాస్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి

**పిఎస్యు జిల్లా కార్యదర్శి గోపి.**




కడప ఏప్రిల్ 15 : కడప జిల్లా చింతకొమ్మ మండలం భగత్ సింగ్ నగర్ లోని వికాస్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలనీ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ఏ ఓ మున్సీర్ ఖాన్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.అనంతరం పీఎస్ యు జిల్లా కార్యదర్శి గోపి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రభుత్వ అనుమతి పొందిన ప్రైవేటు పాఠశాలలలో ఎలాంటి ఇతర కోచింగ్ సెంటర్ లు నిర్వహించరాదు అన్నారు. కానీ వికాస్ స్కూల్ యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అదే పాఠశాలలో ఎలాంటి అనుమతులు లేకపోయినా నవోదయ, పాలిటెక్నిక్, ఏపీఆర్జేసీ,సైనిక కోచింగ్ సెంటర్ల పేరుతో వేర్వేరు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను కోచింగ్ సెంటర్లో చేర్పించుకొని వారి వద్ద నుంచి వేల రూపాయలు వసూలు చేస్తూ ఒకవైపు ప్రభుత్వాన్ని మరోవైపు తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయంపై గతంలో మండల విద్యాశాఖ అధికారి కి తెలియజేసిన ఫలితం లేకపోవడంతో జిల్లా విద్యాశాఖ అధికారులు దృష్టికి తీసుకోని వెళ్లడం జరిగిందని తెలిపారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి అనుమతి లేని వికాస్ నవోదయ సైనిక్ కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకొని వికాస్ స్కూల్ బిల్డింగ్ లో అనేక రకాల కోచింగ్ సెంటర్లు నిర్వహిస్తున్న వికాస్ స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని కోరారు. లేకపోతే జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం వద్ద ఆందోళన చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పీఎస్ నాయకులు సురేంద్ర పాల్గొన్నారు.

# పక్స్ బోర్డ్ ఆమెంబ్మెంట్ బిల్లు 2025 రాజ్యాంగ వ్యతిరేకం





కడప ఏప్రిల్ 15 : బాక్స్ బోర్డు ఆమెంబ్మేంట్ బిల్లు 2025 రాజ్యాంగ వ్యతిరేకం అంటూ మాజీ డిప్యూటీ సీఎం రంజాద్ భాష అన్నారు. మంగళవారం ఈ సందర్భంగా కడప నగరంలోని మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గారి నివాస కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ భాష మాట్లాడు తూఆర్టికల్ 13,14,15, 21,25,26, 29,30 300-%ూ% ఉల్లంఘనకు పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని కలరాసారు.ఈ బిల్లుకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశాం.16 వ తేదీ దీనికి సంబంధించి హియరింగ్ కు వస్తుంది.. ఆరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్ తరపున వాదనలు వినిపిస్తారు.మొదటి నుండి ఈ బిల్లుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ వ్యతిరేకమని స్పష్టం చేసింది.పార్లమెంట్ లో బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయాలని వైఎస్ఆర్సీపీ ఎంపీలకు విప్ కూడా జారీ చేశారు.తిరిగి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పై టీడీపీ దుష్ప్రచారం చేయడం విడ్డూరం.రెండు నాలుకల ధోరణి అన్నారు. రెండు కళ్ళ సిద్ధాంతం ఎవరిది అనేది.. ఏ పార్టీ అనేది ప్రజలకు అందరికీ తెలుసు.ఇప్పటికైనా వైఎస్ఆర్ కాంగ్రెస్ పై దుష్ప్రచారం మానుకోవాలి ఈ చట్టంలో సవరణలు చేసేలా చూస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు.ఎక్కడా బిల్లులో చంద్రబాబు సవరణలు జరగలేదు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అలీ అక్బర్, జహీర్,డిష్ జిలాన్, మహమ్మద్ షఫీ,అస్మతుల్లా ఖాన్, నార్త్ జోన్ అధ్యక్షులు బీహెచ్ ఇలియాస్, మాజీ కార్పొరేటర్ పవర్ అల్తాఫ్, రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి జాఫుల్లా, నాయకులు జమీల్, రిజ్వాన్, రాయల్ బాబు, డాక్టర్ అస్గర్ అలీ ఖాన్, అక్బర్ అలీ, ఎండి అబ్దుల్లా, మాస్టర్ అహ్మద్, సలీం సాహెబ్, అబ్దుల్ సుభాన్, అల్లా బకాష్ తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రమణి బౌతిక కాయానికి రాకేష్ కిరణ్ నివాళి



ఏప్రిల్15 మనం న్యూస్ నారాయణవనం: నారాయణవనం మండలం కసి మిట్ట హరిజన వాడకు చెందిన సుబ్రమణి మంగళవారం మరణించారు.సమాచారం తెలుసుకున్న వైయస్ఆర్సీపీ చిత్తూరు ఉమ్మడి జిల్లా కార్యశీలక నాయకులు రాకేష్ కిరణ్ కసి మిట్ట హరిజన వాడలోని. స్వగృహానికి చేరుకుని ఆయన భౌతిక కాయానికి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అయ్యప్ప. మాజీ సర్పంచ్ పీజీ బాబు. సర్పంచ్ నాగూర్.వైయస్సార్ సిపి సీనియర్ నాయకులు అశోక్. గోవిందస్వామి. జగన్నాథం. మంజునాథం. పాల్గొన్నారు.

## గుండెపోటుతో వ్యక్తి మృతి





మదనపల్లి, ఏప్రిల్ 15,మనం న్యూస్: మదనపల్లె శేష మహల్ వద్ద నర్సు ఇంటిలో వ్యక్తి గుండె పోటుతో చనిపోవడం మంగళవారం స్థానికంగా కలకలం రేపుతోంది. ఎస్బిఐ కాలనీకి చెందిన లేట్ ఓబుల్ రెడ్డిగారి రంగారెడ్డి కొడుకు శ్రీనివాస గాంధీ (50) శేష మహల్ సినిమా థియేటర్ వద్ద ఉండే రిటైర్డ్ నర్సు ప్రమీల ఇంటికి వెళ్ళాడు. దాహంగా ఉందని ఆమె వంట గదికి వెళ్లి నీళ్లు తాగుతూ కుప్ప కూలి ప్రాణాలు విడిచాడని సమాచారం. వన్ టౌన్ పోలీసులు వెంటనే వెళ్లి మృత దేహాన్ని పరిశీలించి, మృతుడి భార్య సుగుణ చౌడేపల్లి విఆర్ఓ కావడంతో ఆమెకు ఫోన్ చేసి సమాచారం అందించామన్నారు.

## ఆకతాయిలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**డి.ఎస్.పి సయ్యద్ మహమ్మద్ అజీజ్**




వెదురు కుప్పం. మనం న్యూస్ ఏప్రిల్ 15: వెదురు కుప్పం మండలంలో త్వరలో ప్రారంభం కానున్న భారత ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని నగిరి డి.ఎస్.పి సయ్యద్ మహ్మద్ అజీజ్ సూచించారు. మంగళవారం వెదురు కుప్పం పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పత్రికా విలేకరుల సమావేశంలో మండలంలో పేకాట గుర్రం పందాలు నాకు సారా వ్యవస్థ ఆకతాయిలు బలపడితే పేరుపైన కఠిన చర్యలు ఉంటాయని డిఎస్పి సయ్యద్ మహమ్మద్ అజీజ్ తెలియజేశారు. అదేవిధంగా మండలంలో జరుగుతున్న జల్లికట్టు నిర్వహించకూడదని, మహాభారత ఉత్సవాలలో ఆకతాయిల ఆగడాలను అరికట్టాలని ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో వెదురుకుప్పం ఎస్ఐ వెంకటసుబ్బయ్య, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## స్వర్గీయ బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కి నివాళులు అర్పించిన బొజ్జల కుటుంబ సభ్యులు.




శ్రీకాళహస్తి రూరల్, ఏప్రిల్ 15,మనం న్యూస్. మాజీ మంత్రి బొజ్జల గోపాల కృష్ణా రెడ్డి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి బొజ్జల కుటుంబ సభ్యులు ఘన నివాళు లర్పించారు. మంగళవారం బొజ్జల గోపాలకృష్ణారెడ్డి జయంతి సందర్భంగా ఊరందూరు గ్రామంలో వారి స్వగృహం నందు వారి చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం బొజ్జల గోపాల కృష్ణారెడ్డి, ఆయన సోదరుడు బొజ్జల హరినాథ్ రెడ్డి ల సమాధుల వద్ద బొజ్జల బృందమ్మ, బొజ్జల సుధీర్ రెడ్డి, బొజ్జల రిషితా రెడ్డి తదితరులు నివాళులర్పించారు.

## అంబేద్కర్ కమిటీకి పార్టీలను అంటకట్టకండి.

బుచ్చినాయుడు కండ్రిగ, ఏప్రిల్ 15,మనం న్యూస్. అంబేద్కర్ కమిటీకి రాజకీయ పార్టీల ను అంట గట్టి విమర్శలు చేసిబడుగు బలహీన వర్గాలమనోభావాలు దెబ్బతీయ వద్దని కమిటీ నాయకులు ఉగ్గుమూడి గురునాధం, దేవకుమార్, కత్తి ధర్మయ్య లు కోరారు. గత 25 సంవత్సరాలుగా బి.యన్.కండ్రిగ మండలంలో అంబేద్కర్ మండల ఎస్సీ ఎస్టీ గ్రామీణ అభివృద్ధి సంఘం ఏర్పాటు చేసి సేవాకార్యక్రమాలుచేపడుతున్నామన్నారు. ఇందులో అన్నీ పార్టీలకు చెందిన నాయకులు, ఉద్యోగ,నిరుద్యోగ నాయకులు ఉన్నారని తెలిపారు. ఎలాంటి కార్యక్రమాలు చేసినా బయట ఏ పార్టీ నాయకుల దగ్గర ఒక్కరూపాయి కూడా తీసి కార్యక్రమాలు చేసే పరిస్థితి సంఘానికి లేదని స్పష్టం చేశారు. తాము ఏ కార్యక్రమాలు చేసినా అన్నీ పార్టీ నాయకులను అన్ని శాఖల అధికారులు ను గౌరవంగా ఆహ్వానించడం కమిటీ ఆనవాయితీగా వస్తోందన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కార్యక్రమాలలో అందరూ సమానమే గతంలో ఎన్నో కార్యక్రమాలకు టీడీపీ, బీజేపీ, కమ్యూనిస్టు పార్టీలతో, కలిసి కార్యక్రమాలు చేశామని గుర్తు చేశారు. ఇది తెలియక ప్రాంతం ఎరుగక కమిటీ నిబంధనలు ఒక పార్టీ పేరు కమిటీకి అంట కట్టడం సరైనా పద్ధతి కాదన్నారు. మునిచంద్ర నాయుడు మరికొందరు విమర్శలు చేయడం సరికాదన్నారు.బహుశా కొత్తగా వచ్చారేమో బి.యన్.కండ్రిగ అంబేద్కర్ కమిటీ గురించి తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందన్నారు.సమాచారం పూర్తిగా తెలుసుకోకుండా మాట్లాడితే నాయకులు విలవులను కొల్పాతారని హితవు పలికారు.తామంతా అంబేద్కర్ ఆశయాలు కోసం పనిచేసే వారమన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలకు దరఖాస్తులు చేసుకోండి

**ఎంపీడీవో భానుమూర్తి రావు**



కలికిరి ఏప్రిల్ 15 మనం న్యూస్: ఎస్సీ కార్పోరేషన్ ద్వారా సబ్సిడీ రుణాల మంజూరు కు దరఖాస్తులు చేసుకోవాలని మంగళవారం ఎంపీడీవో భానుమూర్తి రావు తెలిపారు. బీపీఎల్ పరిధిలో గల 21 సం" నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు గల వారు అర్హులని పేర్కొన్నారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో ఈ నెల 15 వ తేదీ నుండి మే 10 వరకు ఆన్లైన్ లో ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఆన్లైన్ చేసిన సంబంధిత పత్రాల ను ఎంపీడీవో కార్యాలయంలో అందజేయాలన్నారు.